**<u>పత్రికాప్రకటన</u>** **<u>కాకినాడ , జూన్ 18, 2019.</u>**

**<u>ఎస్ .హెచ్-216 నిర్వహణ మెరుగ్గా ఉండాలి.</u>**

**<u>ప్యాకేజ్- 1 మరియు 2 పనులను పరిశీలించిన కలక్టర్ మురళీధర్ రెడ్డి</u>**

జిల్లాలో కత్తిపూడి నుండి కాకినాడ వరకు పూర్తయిన ఎన్.హెచ్.-216 విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు నిర్వహణ సక్రమంగా ఉండాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఎన్.హెచ్. అధికారులకు సూచించారు. ప్యాకేజ్-1 లో భాగంగా కత్తిపూడి నుండి కాకినాడ బైపాస్ వరకు 27.5 కి.మీ.ల మేర 480 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్డు పనులను కలక్టర్ మంగళవారంనాడు పరిశీలించారు. ఈ పనులను కాకినాడ నుండి కత్తిపూడి సెంటర్ వరకు కలక్టర్ పరిశీలించి ఈ రోడ్డు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్డు మీడియంలో వేసిన మొక్కల సంరక్షణ చేపట్టడంతో పాటు, చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటాలని కలక్టర్ సూచించారు. కత్తిపూడి జంక్షన్ లో జాతీయ రహదారి 16ను కలిపే సర్వీస్ రోడ్డు నిర్వహణ మెరుగుపరచాలని అన్నారు. జాతీయ రహదారిలో లైటింగ్ మరియు సైన్ బోర్డుల నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. తరువాత కాకినాడ నుండి చేపట్టే ప్యాకేజీ-2 లోని కాకినాడ బైపాస్ పనుల్లో భాగంగా సర్పవరం దగ్గర నిర్మాణంలో ఉన్న రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ పనులను కలక్టర్ పరిశీలించారు. రెండో ప్యాకేజి పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు డిశంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంలో అనుసరిస్తున్న నాణ్యతను కూడా కలక్టర్ పరిశీలించారు. కలక్టర్ వెంట జేసి-2 సిహెచ్.సత్తిబాబు, ఎన్.హెచ్-216 అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్.వెంకటరమణ తదితరులు ఉన్నారు.